క్లుప్తంగా

పలు గ్రామాల్లో వేంకటేశ్వరుని కల్యాణం


విశేష అలంకరణలో స్వామి

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లి, కేదారిలంక, టేకి, అంగర గ్రామాల్లో ఆదివారం వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని స్వామి ఆలయాల్లో వేద పండితులు కల్యాణ పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

సీతారామచంద్రులకు విశేష పూజలు


విశేష పూజలు అందుకున్న సీతారాముల వారు

మండపేట: ఆదివారం ఏకాదశి కావడంతో పట్టణంలోని బురుగుంట చెరువు గట్టు సీతారామ క్షేత్రంలో కొలువైన సీతారామ చంద్రుల వారికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చకుడు వరదాచార్యులు ఆధ్వర్యంలో సీతారామ చంద్రమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మల్లిపూడి గణేష్ , మల్లిపూడి కొండయ్య కుటుంబ సభ్యులు నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని మహిళలు ఆలయానికి వెళ్లి స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

కాజులూరు: మండలంలోని మంజేరుకు వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని స్థానిక పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గండి గోగులమూర్తి(గోపాల్) తదితరులు కోరుతున్నారు. ఆదివారం గ్రామంలో గోపాల్, స్థానిక నాయకులు గండి శ్రీనివాసపాపారావు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ గతంలో గ్రామానికి కాకినాడ డిపో నుంచి ఆర్టీసీ బస్సు రోజుకి నాలుగుసార్లు వచ్చి వెళ్లేదన్నారు. ఇటీవల నష్టాల పేరుతో ఆర్టీసీ అధికారులు బస్సు రూటును రద్దు చేశారు. దీంతో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ బస్సును పునరుద్ధరించాలన్నారు.

వ్యాపారులు నిబంధనలు పాటించాలి

కాజులూరు: గ్రామాల్లోనూ తినుబండారాలు విక్రయించే వ్యాపారులు ప్రభుత నిబంధనలు కచ్చితంగా పాటించాలని గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.సౌజన్య అన్నారు. ఆదివారం గ్రామంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న చెదురుమదురు వర్షాలకు వాతావరణ కాలుష్యం ఏర్పడి అంటురోగాలు ప్రబలేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బయట మార్కెట్‌లో ఆహారపదార్థాలు విక్రయించే వ్యాపారులు తయారీలోనూ, అమ్మకాల సమయాల్లోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆకర్షణీయంగా ఉండేందుకు రంగులు, రసాయనాలు ఉపయోగించటం, బహిరంగంగా మూతలు లేకుండా విక్రయించటం నిర్వహిస్తే ఎఫ్‌ఎస్‌ఎస్ యాక్టు-2006 ప్రకారం అధికారులు కఠిన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

ధనమ్మతల్లికి పూజలు

కపిలేశ్వరపురం: మండలంలోని ఆధ్యాత్మిక కేంద్రమైన ధనమ్మ మర్రిలో ధనమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కావడంతో కపిలేశ్వరపురం మండలంతోపాటు ఆలమూరు, కొత్తపేట, అయినవిల్లి, కె.గంగవరం మండలాల భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. గోదావరి చెంత ఆహ్లాదకర వాతావరణాన్ని పర్యాటకులు ఆస్వాదించారు.

శ్రీరస్తు..ఉచిత విద్యా ప్రాప్తిరస్తు

- పేద విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్ విద్య
- కార్పొరేట్ స్కూల్స్‌లో ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్న ప్రభుత్వం
- నేటితో ముగుస్తున్న తొలి విడత గడువు


విద్యార్థినులు

రాయవరం: చదువుకు పేద, పెద్ద అనే అంతరాలు ఉండవు. అడ్డుగోడలు అంతకన్నా ఉండకూడదు. ప్రతిభ ఒక్కటే విద్యకు కొలమానం. పేదరికాన్ని పారదోలే పెద్ద ఆయుధం విద్య. అక్షర జ్ఞానంతోనే పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చనే సంకల్పంతో విద్యా రంగంతో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పేద విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్య అందించేందుకు నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పేద పిల్లలకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించగా, తొలి విడత అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం సాయంత్రంతో ముగుస్తోంది.

క్లస్టర్ పరిధిలో..

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుతో 2024-25 విద్యా సంవత్సరంలో పేద విద్యార్థులకు ఒకటో తరగతిలో ప్రవేశం కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో విధిగా 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి. అనాథలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక బాధిత చిన్నారులకు ఐదు శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, ఇతర వర్గాలకు ఆరు శాతం చొప్పున సీట్లు కేటాయించారు. ఈ ప్రకారం క్లస్టర్ పరిధిలోని రామచంద్రపురం, మండపేట మున్సిపాలిటీతో పాటుగా మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, కె.గంగవరం, రామచంద్రపురం మండలాల పరిధిలో ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు రిజిస్టర్ చేసుకున్నాయి. ఈ పాఠశాలల్లో ఆయా మండలాలకు చెందిన 304 మంది విద్యార్థులకు తొలి విడతలో భాగంగా అడ్మిషన్లు పొందేందుకు సీట్లు కేటాయించారు. ఈ నెల 18 నాటికి వారిలో 242 మంది అడ్మిషన్లు పొందారు.మరో 62 మంది విద్యార్థులు వివిధ కారణాలతో అడ్మిషన్లు తీసుకునేందుకు నిరాకరించారు.

తొలి విడతలో ఒకటో తరగతిలో అడ్మిషన్లు ఇలా..

మండలం	ఎంపికైన విద్యార్థులు	చేరిన విద్యార్థులు	అడ్మిషన్ పొందని విద్యార్థులు
మండపేట	124	108	62
రాయవరం	37	30	07
కె.గంగవరం	11	05	06
కపిలేశ్వరపురం	18	11	07
రామచంద్రపురం	114	88	26

14417 టోల్ ఫ్రీ నంబర్

ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు, సీట్లు పొందే అంశాలపై ఏమైనా ఇబ్బందులు, అనుమానాలు ఉంటే నివృత్తికి ప్రభుత్వం 14417 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచింది. విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. వచ్చిన గ్రీవెన్స్‌లను సత్వర పరిష్కారం కోసం ఎంఈవో, డీఈవో స్థాయిలో ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేశారు.

ఫీజు చెల్లింపు ఇలా..

ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఏడాదికి ఎంత ఫీజు చెల్లించాలనేది ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది. పట్టణ ప్రాంత పాఠశాలల్లో రూ.8 వేలు, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో రూ.6,500 ఫీజుగా నిర్ధారించారు. వీటిని అమ్మ ఒడి పథకం కింద విద్యార్థులు ప్రవేశం పొందిన పాఠశాలలకు ప్రభుత్వం చెల్లించనుంది.

ప్రవేశాలకు చర్యలు



ప్రభుత్వం తొలి విడతలో ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలకు ఒకటో తరగతిలో అడ్మిషన్లకు సీట్లు కేటాయించింది. ఆ ప్రకారం ఆయా ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. సాంకేతిక ఇబ్బందులు ఏర్పడినపుడు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం.

– నాయుడు రామచంద్రరావు, ఎంఈవో, మండపేట

చేరకుంటే సీటు రద్దు



ప్రతి ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ప్రభుత్వం కేటాయించింది. ఈ నెల 20వ తేదీ అడ్మిషన్లు పొందేందుకు తుది గడువుగా ప్రభుత్వం నిర్ణయించింది. గడువు ముగియకుండానే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేశాలు పొందారు. కొందరు సాంకేతిక కారణాలతో అడ్మిషన్లు పొందేందుకు నిరాకరించారు. అడ్మిషన్ పొందని వారికి సీటు రద్దవుతుంది.

– మానుపూడి శ్రీనివాసు, ఎంఈవో, రామచంద్రపురం

వైభవంగా సత్యనారాయణ స్వామి కల్యాణం


ద్రాక్షారామలో రమా సత్యవతీ సమేత సత్యనారాయణస్వామి కల్యాణ వేడుక

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న రమా సత్యవతీ సమేత సత్యనారాయణ స్వామి దివ్య కల్యాణం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కొంతేటి శ్రీనివాస భీమ శంకరం, దేవులపల్లి ఫణిరామకృష్ణ, బి.శివరామకృష్ణ శర్మ, సామంచి రాజేశ్వర శాస్త్రి, తుట్టగుంట సతీష్‌కుమార్ శర్మ బ్రహ్మత్వంలో, వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి కల్యాణ వేడుకను భక్తులు కనులారా తిలకించారు. ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు, దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీరామ ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి, పాకశాసన స్వామివార్ల కల్యాణ వేడుకలు

ద్రాక్షారామ ప్రధాన రహదారిలో వేంచేసిన వేంకటేశ్వరస్వామి, భీమేశ్వరాలయ సమీపంలో వేంచేసిన పాకశాసన స్వామివార్ల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కల్యాణ వేడుకలు తిలకించారు.


సత్యనారాయణ స్వామి కల్యాణ వేడుకను తిలకిస్తున్న భక్తులు

దంచి కొట్టిన వాన

- చల్లబడిన వాతావరణం
- రహదారులు జలమయం


భారీ వర్షానికి టార్పాలిన్ కప్పుకుని తరలిస్తున్న ధాన్యం లోడు

రాయవరం: వాతావరణం చల్లబడింది. ఆదివారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా కారుమబ్బులు కమ్ముకుని, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. ఇప్పటికే రహదారులపై ఉన్న ధాన్యపు రాశులు, ఇటుకల బట్టీలోని పచ్చి ఇటుకను కాపాడుకునేందుకు రైతుల, బట్టీ యజమానులు ప్రయత్నించారు. అప్పటికపుడు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కారు మబ్బులు కమ్ముకుని ఒక్కసారిగా చీకటిగా మారడంతో వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లబడిన వాతావరణం కొంత ఊరట ఇచ్చింది. ఈ నెల 22న బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యం, నైరుతి రుతు పవనాలు జూన్ మొదటి వారంలో కేరళను తాకనున్నట్లు తెలియజేయడంతో వాతావరణం ఇక చల్లబడినట్లేనని పలువురు భావిస్తున్నారు. అయితే రోహిణి కార్తె వెళితేనే వాతావరణం చల్లబడినట్టుగా భావించాలని కూడా పలువురు చెబుతున్నారు.

భారీ వర్షం

రామచంద్రపురం: నియోజకవర్గంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఉదయం వేడితో కూడిన ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం ఒంటి గంట దాటిన తరువాత కారు మబ్బులతో ఆకాశం మేఘావృతమై భారీ వర్షం వచ్చింది. దీంతో రెండు గంటల సేపు పట్టణంలో రాకపోకలకు అంతరాయం కలిగి ప్రజాసంచారం నిలిచిపోయింది. ఒక్కసారిగా పెద్ద ఎత్తున వర్షం రావటంతో రామచంద్రపురం బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.


పట్టణంలోని భారీగా కురుస్తున్న వర్షం


కారుమబ్బులతో చీకటిగా మారడంతో లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనదారుడు

సోమన్న పెండ్లికొడుకాయనె..


శ్రీబాలాత్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామి

రాయవరం: మండలంలోని సోమేశ్వరంలో కొలువైన సోమేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం ఆదివారం రాత్రి నేత్ర పర్వంగా సాగింది. గ్రామస్తులందరూ పెండ్లి పెద్దలుగా వ్యవహరించగా స్వామి వారు దేవేరులకు పురోహితులు వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు పరిటాల సుబ్రహ్మణ్యశర్మ కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామివారిని పెండ్లికొడుకుగా, అమ్మవారిని పెండ్లి కూతురుగా అలంకరించారు. వివాహ వేడుకలో భాగంగా ముత్తైదువులు పసుపు దంచారు. సాయంత్రం ఐదు గంటలకు స్వామివారు, దేవేరులను నంది వాహనంపై గ్రామోత్సవం చేశారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో భక్తుల శివనామ స్మరణ నడుమ శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ గరగ వెంకటేశ్వరరావు, అమ్మాజీ దంపతులు పీటలపై కూర్చుని కల్యాణ క్రతువు జరిపించారు. సర్పంచ్ ఆరిఫ్, సొసైటీ చైర్మన్ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు గరగ శ్రీనివాసరావు, టేకుమూడి చక్రం, ఆలయ ఈవో బాలాజీ రామ్‌ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు.

ఓటెత్తిన పల్లె జనం

- కె.గంగవరంలో అధికంగా 87.36 శాతం
- ఫలితాలపై ఉత్కంఠ


ఈ నెల 13న జరిగిన ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు క్యూలో నిలుచున్న మహిళలు

రామచంద్రపురం: ఈనెల 13న జరిగిన సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధికంగా 86.59 శాతం పోలింగ్ నమోదయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరగడంపై అటు అధికార, ప్రతిపక్ష నేతలు తమదంటే తమదే విజయం అంటున్నారు. పందెం రాయుళ్ల కాయ్‌రాజా కాయ్ అంటూ కాలు దువ్వుతున్నారు. నియోజకవర్గంలో రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో ఓటింగ్ పెరగటంతో పాటుగా మహిళలు కూడా పెద్ద ఎత్తున ఓటు వేయటంతో ఆసక్తికరంగా మారింది.

రామచంద్రపురం అర్బన్‌లో..

పట్టణంలో మొత్తం 35,758 ఓట్లు ఉండగా 27,973 పోలయ్యాయి. వీటిలో మహిళలు 14,285, పురుషులు 13688 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పట్టణ పరిధిలో 78.23 శాతం పోలింగ్ నమోదు అయింది.

రామచంద్రపురం రూరల్‌లో..

రామచంద్రపురం మండలంలో మొత్తం 58,204 ఓట్లు ఉండగా 50,615 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మహిళలు 25,286, పురుషులు 25,328 థర్డ్ జెండర్ 1 ఓటు వేశారు. మొత్తంగా 86.96 శాతం పోలింగ్ నమోదయింది. అత్యధికంగా కన్నడతోట గ్రామం బూత్ నంబర్ 95లో 95.59 శాతం, అత్యల్పంగా ద్రాక్షారామ నున్నవారివీధి బూత్ నంబర్ 76 నందు 77.48 శాతం నమోదు అయింది.

కాజులూరు మండలంలో...

మండలంలో మొత్తం ఓట్లు 56,950, పోలైన ఓట్లు 49,646, మహిళలు 24,437, పురుషులు 25,209 ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా కాజులూరు మండలంలో 87.17 శాతం నమోదు చేసుకుంది. తర్లంపూడి గ్రామం 144 పోలింగ్ బూత్ నందు అత్యధికంగా 93.67 శాతం అత్యల్పంగా గొల్లపాలెం పోలింగ్ బూత్ నంబర్ 108లో 77.76 శాతం పోలింగ్ నమోదయింది.

కె.గంగవరం మండలంలో....

మండలంలో మొత్తం ఓట్లు 52,295 ఉండగా పోలైన ఓట్లు 45,683, మహిళలు 22,479, పురుషులు 23,204 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మండలంలో మొత్తంగా 87.36 శాతం పోలింగ్ నమోదయింది. అత్యధికంగా సుందరపల్లి గ్రామం పోలింగ్ బూత్ నంబర్ 223లో 94.02 శాతం అత్యల్పంగా మల్లవరంలోని 222 పోలింగ్ బూత్‌లో 76.26 శాతం పోలింగ్ నమోదయింది. ఈ మండలంలో గతంలో వైఎస్సార్ సీపీకి అత్యధికంగా 5678 వరకు మెజార్టీ లభించింది. ఈ సారి గతం కంటే అధికంగా పోలింగ్ నమోదు కావటంతో మరింతగా వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

94 శాతం దాటిన పోలింగ్

పట్టణ ప్రాంతంలో గతం కంటే ఈ సారి అధికంగా పోలింగ్ జరిగింది. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లోనూ గతం కంటే ఎక్కువగానే పోలింగ్ జరిగింది. వైఎస్సార్ సీపీకి పట్టున్న గ్రామాల్లో సైతం 94 శాతం ఓటింగ్ జరగటంతో వైఎస్సార్ సీపీ విజయం ఖాయంగా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా పూర్తిగా గ్రామీణ ప్రాంతాలైన కె.గంగవరం, కాజులూరు మండలాల్లో 94 శాతం దాటి పోలింగ్ జరగటంపై అధికార పార్టీకి అనుకూలంగా పోలింగ్ జరిగిందనే చర్చ జరుగుతుంది. గతంలో జనసేన టీడీపీకి కంచుకోటలుగా ఉన్న చోట్ల కూడా ఈ సారి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కాజులూరు మండల గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున ఓట్లు వేయటంతో ప్రతిపక్ష పార్టీకి ఎదురు దెబ్బతగినట్లేనని ప్రతి చోట చర్చ జరుగుతుంది. దీనికి తోడు నియోజకవర్గంలో పోలింగ్ రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రశాంతంగానే పోలింగ్ జరగటం కూడా వైఎస్సార్ సీపీకి అనుకూలంగా భావిస్తున్నారు.

వేసవిలో చిన్నారులు జాగ్రత్త

- చిన్నారులకు సంకట కాలం
- ఆటలమ్మ, గవదబిళ్లలతో అసౌకర్యం
- పరిశుభ్రతే కీలకమంటున్న వైద్యులు

రామచంద్రపురం రూరల్: వేసవి కాలం ప్రారంభమైతే చాలు చికెన్ పాక్స్(ఆటలమ్మ), గవదబిళ్లలు వంటి సమస్యలు పిల్లల్లో అధికంగా కనిపిస్తాయి. ప్రస్తుతం పలు గ్రామాల్లో ఈ సమస్యలతో చిన్నపిల్లలు బాధపడుతున్నారు. చాలామంది తమ పిల్లల్ని ఆస్పత్రులకు తీసుకువస్తుంటే.. కొంతమంది పూర్వం కాలం పద్ధతుల్లో నాటు వైద్యం చేయిస్తున్నారు. అన్ని వయసుల వారికి ఈ వ్యాధుల సోకే అవకాశం ఉన్నా చిన్నారులకు త్వరగా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధుల బారిన పడిన వారికి జలుబు, జ్వరం, శరీరంపై పొక్కులు, దవడలకు ఇరువైపులా బిళ్లలు, నొప్పి వంటి సమస్యలు తీవ్రంగా బాధిస్తాయి. ముందు జాగ్రత్తతోనే ఈ ప్రమాదకర అంటువ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, 15 ఏళ్లలోపు బాలబాలికలపై మరింత శ్రద్ధ వహించాలంటున్నారు.

జాగ్రత్త వహించాలి

నియోజకవర్గంలోని ఐదేళ్లలోపు చిన్నారులు కాజులూరు మండలంలో 3887 మంది, కె. గంగవరం మండలంలో 4922 మంది, రామచంద్రపురం మండలంలో 3890 మంది మొత్తం 12699 మంది చిన్నారులు ఉన్నారు. ఈ వేసవిలో వారి పట్ల మరింత శ్రద్ధ చూపాలని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఈ సమస్యలు ఎక్కువగా వస్తాయని అంటున్నారు. ఈ వ్యాధులు ప్రాణాంతకం కాకపోయినా వ్యాధి సోకిన వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతారు. ఆకలి లేకపోవడంతో ఆహారం సరిగ్గా తీసుకోలేక బాగా నీరసించిపోతారు. చర్మంపై నీటి పొక్కులు, దురదలు వంటి లక్షణాలు వారం నుంచి పదిహేను రోజులకు పైగా బాధిస్తాయి. తొలుత జలుబుతో ప్రారంభమయ్యే ఈ వ్యాధులు క్రమంగా వాటి ప్రభావం చూపుతాయి. శరీరంపై నీటి పొక్కులు, జ్వరం వంటి లక్షణాలు కనిపించగానే ఆటలమ్మగా గుర్తించి తక్షణం వైద్యులను సంప్రదించాలి. నాటు వైద్యం వైపు వెళ్లరాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి యాంటీ వైరల్, యాంటీ బయోటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడమే కాకుండా, వేగంగా నయం కావడానికి అవకాశం ఉంటుంది.

ఆటలమ్మ... జాగ్రత్తలు

సాధారణంగా ఈ వ్యాధి వారం నుంచి పది రోజుల వరకు ఉంటుంది. ఆటలమ్మ అంటు వ్యాధి కావడం వల్ల వ్యాధి సోకిన వారిని మిగిలిన వారికి దూరంగా ఉంచాలి. వ్యాధి సోకిన పిల్లలను ఆటలకు పంపకూడదు. ప్రతి రోజూ స్నానం చేయించవచ్చు. జ్వరం ఉంటే వేడి నీటితో శరీరాన్ని శుభ్రం చేయాలి. దురద రాకుండా పరిశుభ్రత పాటించాలి. చిన్నారులకు చేతి గోళ్లు తీసివేయడం మంచిది. మంచి పౌష్టికాహారం అందించాలి. ఆటలమ్మ వచ్చిన వారు కోరినవన్నీ ఇవ్వాలన్న అపోహతో అన్ని రకాల తినుబండారాలను ఇవ్వడం మంచిది కాదు. తేలికగా జీర్ణమయ్యే మంచి పౌష్టికాహారాన్ని అందించాలి.

గవదబిళ్లలు...జాగ్రత్తలు

గవదబిళ్లల వ్యాధిలో తీవ్రంగా గొంతునొప్పి ఉంటుంది. నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. తరచూ ద్రవ పదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. నీరసం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. శరీరంలో ద్రవాల శాతం తగ్గుతుంది. కాబట్టి ఓఆర్ఎస్ వంటివి తీసుకోవడం మంచిది.


గవద బిళ్లల నమూనా ఫొటో

నాటువైద్యం ప్రమాదకరం

చికెన్ పాక్స్, గవద బిళ్లలు వచ్చిన వారి విషయంలో ప్రజలు అపోహలు, మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యులను సంప్రదించాలి. చాలామంది మూఢనమ్మకాలతో వైద్య సహాయం తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. వైద్యుల సలహా తీసుకుని అవసరమైన మందులకు క్రమం తప్పకుండా వాడాలి. వ్యాధి ఎక్కువగా ఉంటే మెదడు, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. గర్భిణులపై ఈ సమస్య తీవ్ర ప్రభావం చూపుతుంది. నాటువైద్యాన్ని ఆశ్రయిస్తే ప్రమాదానికి దారి తీస్తుంది.


చికెన్ పాక్స్ నమూనా ఫొటో

వైద్యులను సంప్రదించాలి



ఆటలమ్మ, గవద బిళ్లలు వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ప్రస్తుతం చిన్న పిల్లలు ఎక్కువగా ఈ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అందుబాటులోని వైద్యులను సంప్రదించాలి. వారి సూచనల మేరకు మందులు వాడాలి.

– డాక్టర్ ఎస్. ప్రశాంతి, డివిజనల్ మెడికల్ ఆఫీసర్, రామచంద్రపురం

బహిరంగ కౌలు వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, వెలగతోడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ [illegible] స్వామి వారి దేవస్థానం [illegible] ది.01-06-2024 [illegible] సాయంత్రం గం.4.00 లకు శ్రీ స్వామివారి ఆలయం వద్ద 2024-2025 నుండి 2026-2027 వరకు 3 సంవత్సరములకు [illegible] కౌలు బహిరంగ వేలం [illegible]. కావున ఆసక్తి గలవారు వేలం పాట నందు పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

క్ర.సం.	స.సం.నెం.	విస్తీర్ణం ఎ.సెం.	భూమి ఉన్న గ్రామం	ప్రథమ ధరావత్తు
1.	49/2	4-14	[illegible]	5000/-
	మొత్తం	4-14		

[illegible] ది.16-05-2024 కార్యనిర్వహణాధికారి

భూములు కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, [illegible] గ్రామంలో గల శ్రీ [illegible] [illegible] ది.28-05-2024 [illegible]

ముద్రగడ వీరేశ్వరరావు
సత్రం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్
[illegible] 18-05-2024

బహిరంగ కౌలు వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, [illegible] గ్రామంలో వేంచేసియున్న శ్రీ [illegible] స్వామి వారి దేవస్థానం [illegible] ది.01-06-2024 [illegible] మధ్యాహ్నం గం.3-00లకు [illegible] 2024-2025 నుండి 2026-2027 వరకు 3 సంవత్సరములకు [illegible] కౌలు బహిరంగ వేలం [illegible]. కావున ఆసక్తి గలవారు వేలం పాట నందు పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

క్ర.సం.	స.సం.నెం.	విస్తీర్ణం ఎ.సెం.	భూమి ఉన్న గ్రామం	ప్రథమ ధరావత్తు
1.	118/1	1-78	[illegible]	[illegible]
2.	95/4	1-05		
3.	107/1	0-18		
4.	78/1	0-76		
5.	102/1	1-70		
6.	126/7	0-16		
	మొత్తం	[illegible]		

[illegible] ది.16-05-2024 కార్యనిర్వహణాధికారి

బహిరంగ కౌలు వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, [illegible] గ్రామంలో వేంచేసియున్న శ్రీ [illegible] ది.03-06-2024 సోమవారం ఉదయం గం.10.00లకు [illegible] 2024-2025 నుండి 2026-2027 వరకు 3 సంవత్సరములకు [illegible] కౌలు బహిరంగ వేలం [illegible]. కావున ఆసక్తి గలవారు వేలం పాట నందు పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

క్ర.సం.	స.సం.నెం.	విస్తీర్ణం ఎ.సెం.	భూమి ఉన్న గ్రామం	ప్రథమ ధరావత్తు
1.	112/1 112/2	0-14 0-36 0-50	[illegible]	5000/-
2.	77/3 219/4 219/5 219/6 219/7	1-19 0-73 0-24 0-17 0-02 2-27	[illegible]	5000/-
	మొత్తం	2-77		

[illegible] ది.16-05-2024 కార్యనిర్వహణాధికారి

బహిరంగ కౌలు వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ [illegible] స్వామి వారి దేవస్థానం, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వారి దేవస్థానము మరియు శ్రీ బంగారమ్మ అమ్మవారి దేవస్థానములకు [illegible] 2024 [illegible] గం. 11.00 లకు [illegible] 2024-2025 నుండి 2026-2027 వరకు [illegible] 3 సంవత్సరములకు [illegible] కౌలు బహిరంగ వేలం [illegible]. కావున ఆసక్తి గలవారు [illegible]

క్ర. నెం.	దేవస్థానం పేరు	భూమి ఉన్న గ్రామం	స.న.నెం.	విస్తీర్ణం ఎ.సెం.
1.	శ్రీ [illegible] స్వామివారి దేవస్థానం, ద్వారపూడి	ద్వారపూడి	91/2	2-19
2.			150	2-40
			151	0-10
			మొత్తం	2-50
3.			161/4	1-46
1.	శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వారి దేవస్థానం, ద్వారపూడి	ద్వారపూడి	160	1-68
1.	శ్రీ బంగారమ్మ అమ్మవారి దేవస్థానం, ద్వారపూడి	ద్వారపూడి	165	0-91
			166	1-09
			మొత్తం	2-00
2.			168	2-00
3.			92/3	1-68

ద్వారపూడి ది.18-05-2024 కార్యనిర్వహణాధికారి